ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆంధ్రప్రదేశ్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ఈరోజు విజయవాడకు చేరుకుని, శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

2. **బృహత్తర్ భారత్** అంతర్జాతీయ సదస్సును ఉద్దేశించి ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తారు.

3. భారత్ ఇండో-పసిఫిక్ దృక్పథంలో ఆసియాన్‌కు సముచిత స్థానం ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

4. భారత్ గత నాలుగేళ్లలో 38 దేశాలతో ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తెలిపారు.

**REV. PREZ- ANDHRA PRADESH VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు విజయవాడకు చేరుకుంటారు. రాష్ట్రపతి ఈ సాయంత్రం విజయవాడలోని శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రేపు విజయవాడలో జాతీయ సరస్ ఆజీవిక మేళా 2026ను ప్రారంభిస్తారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ మేళాను నిర్వహిస్తున్నాయి. ముప్పైకి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 15 వందల మందికి పైగా స్వయం సహాయక సంఘాల మహిళా

సభ్యులు ఈ మేళాలో పాల్గొంటున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు తమ సాంప్రదాయ హస్తకళలను పరిచయం చేయడానికి, మెరుగైన మార్కెట్ వసతులను కల్పించడానికి ఈ సరస్ మేళా ఎంతగానో దోహదపడుతుంది.

**NSD**

**REV BRIHATTAR BHARAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వీడియో సందేశం ద్వారా న్యూఢిల్లీలో 'బృహత్తర్ భారత్: ప్రపంచ వ్యాప్తంగా భారత్ సాంస్కృతిక అనుసంధానాలు' అనే అంతర్జాతీయ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాల నుంచి ప్రతినిధులు, రాయబారులు, మేధావులు ఈ మూడు రోజుల సదస్సులో పాల్గొని భారతదేశ చారిత్రక, సమకాలీన సాంస్కృతిక సంబంధాలపై చర్చిస్తారు. చైనా, జపాన్, మంగోలియా, నేపాల్, ఇరాన్ తదితర దేశాల నుంచి పాల్గొనే వారు ఉమ్మడి సాంస్కృతిక వారసత్వం, నాగరికతా మార్పిడిపై జరిగే చర్చల్లో తమ అభిప్రాయాలను పంచుకుంటారు. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగోర్ ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో కలకత్తాలో 1926 అక్టోబర్ 14న భారతీయ విద్వాంసుల తరం చేత స్థాపించబడిన 'గ్రేటర్ ఇండియా సొసైటీ' శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ సదస్సు జరుగుతుంది.

NSD

**INDIA - TB CASES**

క్షయ వ్యాధి నివారణలో భారత్ మెరుగైన పురోగతిని సాధించింది. 2015 నుంచి 2024 మధ్య కాలంలో దేశంలో కొత్త క్షయ కేసుల నమోదులో 21 శాతం తగ్గుదల నమోదైంది. విస్తృత స్క్రీనింగ్, అధునాతన సాంకేతికత, సమాజ భాగస్వామ్యం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను మరింత తీవ్రం చేసింది. 'టి.బి. ముక్త భారత్ అభియాన్' కింద ఇప్పటి వరకు 28 కోట్ల మందికి పైగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రెండు లక్షలకు పైగా వ్యక్తులకు టి.బి. నివారణ చికిత్సను అందించగా, ఐదు లక్షల 70 వేల మంది కొత్త ని-క్షయ మిత్రులు ఈ ఉద్యమంలో భాగస్వామ్యులయ్యారు. అట్టడుగు స్థాయి వరకు అవగాహన కల్పించేందుకు, 'జోష్' ప్రచార కార్యక్రమాన్ని నిన్న పైలట్ ప్రాతిపదికన 11 రాష్ట్రాల్లో, 55 జిల్లాల్లో నిర్వహించారు. మై భారత్ వాలంటీర్లు, ఎన్.సి.సి. క్యాడెట్లు, ప్రభుత్వ అధికారులను ఒకే

వేదికపైకి తెచ్చిన ఈ ప్రచారం.. వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స పొందడం, వ్యాధి పట్ల ఉన్న వివక్షను రూపుమాపడంపై అవగాహన కల్పిస్తుంది.

**NSD**

**TRUMP RUSSIA DIESEL**

రష్యా నుంచి డీజిల్ దిగుమతి ఒప్పందంపై వస్తున్న విమర్శలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిప్పికొట్టారు. ప్రపంచ మార్కెట్లలో ఇంధన ధరలను తగ్గించడానికే రష్యా డీజిల్ సరఫరాకు సంబంధించిన ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని, ఇది అమెరికా కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. రష్యా మొదట 3 లక్షల టన్నులకు పైగా డీజిల్‌ను, ఆ తర్వాత నవంబరులో 5 లక్షల టన్నులను, ఆపై ప్రతి నెలా 1 మిలియన్ టన్నుల చొప్పున సరఫరా చేస్తుందని ట్రంప్ తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో, 2027 ఏప్రిల్ 7 వరకు రష్యా డీజిల్ రవాణాపై ఉన్న ఆంక్షలను సడలిస్తూ అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ తాత్కాలిక లైసెన్స్‌ను జారీ చేసింది.

**NSD**

**RAJNATH - ASEAN INDIA DEFENCE**

శాంతియుత, స్థిరమైన, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంతం పట్ల భారత్, ఆసియాన్ దేశాలకు స్పష్టమైన ఉమ్మడి ప్రయోజనం ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ ఉదయం న్యూఢిల్లీలో జరిగిన ఆసియాన్-ఇండియా డిఫెన్స్ థింక్ ట్యాంక్ ఫోరమ్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన... భారత్ ఇండో-పసిఫిక్ దృక్పథంలో ఆసియాన్‌కు కేంద్ర స్థానం ఉందని, ఆగ్నేయాసియా దేశాలతో సమాన భాగస్వామిగా కలిసి పనిచేయడమే భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానం దీర్ఘకాలిక నిబద్ధత అని ఆయన స్పష్టం చేశారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

**NSD**

**VAISHNAW - SEMICONDUCTOR**

ప్రపంచ సెమీకండక్టర్ వ్యయాలతో పాటు విశ్వసనీయత, సైబర్ భద్రత ఎంతో కీలకమని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో ఆయన ఈరోజు ప్రసంగించారు. సెమీకండక్టర్ డిజైన్, తయారీ, తుది

ఉత్పత్తుల పరీక్షలలో భారత్‌ను ఒక విశ్వసనీయ భాగస్వామిగా తీర్చిదిద్దడమే దేశం లక్ష్యమని వైష్ణవ్ స్పష్టం చేశారు. స్థిరమైన తయారీ రంగానికి సమగ్ర పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన చెప్పారు. మొబైల్ ఫోన్ పరిశ్రమను ఉదాహరణగా చూపుతూ, భారత్ మొదట అసెంబ్లింగ్‌పై దృష్టి సారించి, ఆ తర్వాత మాడ్యూల్, కాంపోనెంట్ తయారీకి విస్తరించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశీయ అవసరాలను తీర్చడంతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. సెమీకండక్టర్, రైల్వే, రక్షణ రంగ తయారీ పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి భారత్ ఇదే విధానాన్ని అనుసరిస్తోందని చెప్పారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

**NSD**

**GOYAL - TRADE AGREEMENT**

గత నాలుగేళ్లలో భారత్ 38 అభివృద్ధి చెందిన దేశాలతో ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో ఆయన ఈరోజు ప్రసంగించారు. భారతీయ వ్యాపార సంస్థలకు మార్కెట్ అవకాశాలను విస్తృతం చేయడంతో పాటు, దేశ మార్కెట్లను ప్రపంచ భాగస్వాములకు అందుబాటులోకి తీసుకురావడమే భారత్ లక్ష్యమని గోయెల్ తెలిపారు. 2014కు ముందు సుమారు 10 ట్రిలియన్ డాలర్ల జిడిపి కలిగిన ఆర్థిక వ్యవస్థలతో భారత్ వాణిజ్య ఒప్పందాలను కలిగి ఉండేదని, నేడు అది సుమారు 70 ట్రిలియన్ డాలర్లకు పెరిగిందని పేర్కొన్నారు. కెనడా, మెక్సికో, మెర్కోసూర్, యురేషియా, అనేక ఇతర దేశాలతో కూడా భారత్ వాణిజ్య ఒప్పందాల కోసం చర్చలు జరుపుతోందని తెలిపారు. భారత్ ఎల్లప్పుడూ విశ్వసనీయ భాగస్వామ్యాల కోసమే చూస్తోందని పీయూష్ గోయెల్ చెప్పారు.

బైట్ ... పీయూష్ గోయల్

NSD

**CRICKET - 4TH T20I**

భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య ఈరోజు హైదరాబాద్‌లో నాల్గవ టి-20 అంతర్జాతీయ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమవుతుంది. గత ఆదివారం ఇండోర్‌లో జరిగిన మూడో టి-20 మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై 14 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది.

NSD

**SPORTS MINISTRY – COACH**

పారా ఏషియన్ క్రీడల భారత బృందం నుంచి పారా-షూటింగ్ కోచ్ జై ప్రకాష్ నౌటియాల్‌ను క్రీడా మంత్రిత్వ శాఖ తొలగించింది. ఎంపికలో అవకతవకలపై ఆరోపణలు రావడం, దీనిపై దర్యాప్తునకు డిమాండ్లు వ్యక్తమైన నేపథ్యంలో మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఆయన స్థానంలో సుదీర్ఘకాలంగా జాతీయ కోచ్‌గా సేవలందిస్తున్న జీవన్ ఎల్. రాయ్ బాధ్యతలు చేపడతారు.

**NSD**

**SHUKLA :: JAIRAJ MP-I 14.10.2026**

**REV. PREZ- ANDHRA PRADESH VISIT**

President Droupadi Murmu will arrive in Vijayawada today on a two-day visit to Andhra Pradesh. She will inaugurate the National Saras Mela 2026 tomorrow. A report:

**(V/C -ALLU MURALI)**

"*The President will offer prayers at Sri Kanaka Durga Temple in Vijayawada this evening. Tomorrow, she will inaugurate the National Saras Mela 2026 in Vijayawada. The mela is being organised by the Union Ministry of Rural Development in association with the Government of Andhra Pradesh. More than one thousand five hundred women members of Self-Help Groups from over thirty States and Union Territories are participating in the mela. The SARAS Mela 2026 helps women entrepreneurs showcase their traditional crafts, reach wider markets and sell their products to customers across the country. ALLU MURALI, AKASHVANI NEWS, VIJAYAWADA.*"

**ALLU MURALI/VIJAYAWADA/MAIL/0745**

**BISHAL DP-I 14.10.2026**

**GOYAL - TRADE AGREEMENT**

Commerce Minister Piyush Goyal has said that India has signed

preferential trade agreements with 38 developed nations over the past four years. Speaking at the Bloomberg New Economy Forum in New Delhi today, Mr Goyal said, India is aiming to expand market access for Indian businesses while opening the country's markets to global partners. He noted that India's trade agreements covered economies with a combined GDP of around 10 trillion dollar before 2014, which has now risen to approximately 70 trillion dollars. Mr Goyal added that India is negotiating trade agreements with Canada, Mexico, Mercosur, Eurasia and several other countries. Mr Goyal stressed that India is looking for a trusted partnerships.

**(Byte - Piyush Goyal)**

<><>DIPENDRA/1127

**BISHAL DP-I 14.10.2026**
**VAISHNAW - SEMICONDUCTOR**

Union Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has said that trust and cybersecurity are becoming increasingly important in the global semiconductor value chain, alongside cost considerations. Speaking at the Bloomberg New Economy Forum in New Delhi today Mr Vaishnaw said that India aims to position itself as a trusted partner in semiconductor design, manufacturing and testing of finished products. The Minister emphasised that developing a complete ecosystem is essential for sustainable manufacturing.

**(BYTE - Ashwini Vaishnaw)**

Citing the mobile phone industry, Mr. Vaishnaw said India initially focused on assembly before expanding into module and component manufacturing. He added that the country is now manufacturing components to meet domestic demand and has also started exporting them. The Minister said India is following a similar approach to develop its semiconductor, railway and defence manufacturing ecosystems. Mr

Vaishnaw has said that India is strengthening its economy. He said that India’s public debt-to-GDP ratio has declined from 61 per cent to 55 per cent over the past five years. The Minister emphasised that the country aims to build resilience across the financial, economic and technological sectors. Mr. Vaishnaw said that the government is working to strengthen the domestic economy and reduce its vulnerability to global uncertainties

to ensure sustained growth even during turbulent times.

<><>DIPENDRA/1057

**SHUKLA DP-I 14.10.2026**
**INDIA - TB CASES**

India has recorded a 21 per cent decline in new tuberculosis cases between 2015 and 2024, compared to a 12 per cent global decline. The country's TB treatment coverage has reached 92 per cent, against the global average of 78 per cent. The government has intensified efforts towards eliminating tuberculosis through expanded screening, advanced technology and community participation. Under the TB Mukt Bharat Abhiyaan, more than 28 crore people have been screened, over 20 lakh individuals have received TB Preventive Treatment, and five lakh 70 thousand new Ni-kshay Mitras have joined the initiative. To strengthen grassroots awareness, the JOSH - Joint Squad for Health - campaign was organised on the 13th of October across 11 states and 55 districts on a pilot basis. The campaign brings together MY Bharat volunteers, NCC cadets and government officers to promote early detection, timely treatment and awareness against stigma. The government has also introduced a shorter, six-month BPaLM treatment regimen for drug-resistant TB patients. India aims to eliminate tuberculosis through sustained healthcare interventions and public participation.

**SHIWAM KUMAR/PIB/1033**

**SHUKLA DP-I 14.10.2026**
**RAJNATH - ASEAN INDIA DEFENCE**

Defence Minister Rajnath Singh has emphasized that India and ASEAN share a clear interest in a peaceful, stable, and open Indo-Pacific region. Addressing the ASEAN-India Defence Think Tank Forum in New Delhi this morning, Mr Singh said that ASEAN is central to India's Indo-Pacific vision and that India's Act East Policy is a long-term commitment to working with Southeast Asia as an equal partner.

**(S/B: Rajnath Singh)**

Mr. Singh highlighted that the Indian Ocean and the waters of Southeast Asia constitute a single connected maritime space, making its safety a shared responsibility. Pointing to the designation of 2026 as the ASEAN-India Year of Maritime Cooperation, he called for strengthening maritime domain awareness, improving information sharing, and building

collective capabilities to respond to emergencies, piracy, and illegal fishing.

**(S/B: Rajnath Singh)**

Outlining practical steps for the forum, Mr Singh proposed developing a joint India-ASEAN research agenda focused on maritime security, disaster response, cyber threats, and emerging technologies. He also suggested initiating pilot projects, such as tabletop exercises on maritime disaster response and joint studies on counter-drone solutions, alongside promoting Track 1.5 and Track 2 dialogues to sustain discussions.

On the front of defence cooperation, Mr. Singh invited ASEAN nations to collaborate on technologies like artificial intelligence, drones, and space-based systems. He noted that India's 'Aatmanirbhar Bharat' initiative presents opportunities for trusted partners in the co-development, co-production, and maintenance of defence equipment, including patrol vessels, radars, and air defence systems.

**(S/B: Rajnath Singh)**

Highlighting the historical context, the Minister noted that ancient Indian kingdoms, including the Cholas and Pallavas, maintained trade and maritime links with Southeast Asia, providing a strong foundation for today's modern partnership. He observed that think tanks play a vital role in this process by helping governments understand mutual concerns and offering actionable options before challenges escalate into crises.

**ANKIT/1029**

**SHUKLA MP-II 14.10.2026**

**TRUMP RUSSIA DIESEL**

Facing criticism over the diesel deal with Russia, US President Donald Trump defended a deal to release Russian diesel into global markets, saying it is intended to ease high fuel prices and is not meant for the United States. Trump said last Friday that Russia will supply more than 3 lakh tons of diesel, followed by 5 lakh tons in November and 1 million tons thereafter. The US Treasury Department issued a temporary license easing sanctions on Russian diesel shipments until April 7, 2027.

**NANDINI/PTI/0753**

**SHUKLA MP-II 14.10.2026**

**SPORTS MINISTRY - COACH**

The Sports Ministry has removed para-shooting coach Jai Prakash Nautiyal from India's contingent for the Para Asian Games amid allegations

of selection irregularities and demands for an investigation. Long-serving national coach Jeevan L. Rai will replace him. The ministry has also approved 166 athletes for the Para Asian Games, which will begin on October 18 in Aichi-Nagoya, Japan. India won a record 108 medals, including 27 gold, at the previous edition of the Para Asian Games, crossing the 100-medal mark for the first time.

**NANDINI/PTI/0727**